క్లుప్తంగా

ఉపాధి పనులు వేగవంతం


మాట్లాడుతున్న ఎంపీడీవో చంద్రశేఖరరావు

జి.మాడుగుల: మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేట్టిన పనులు వేగవంతం చేయాలని సిబ్బందిని ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పథకం సిబ్బందితో ప్రత్యేక సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ హార్టీకల్చర్, పెండింగ్ అకౌంట్స్, ఈకెవైసీ చేయాలని సూచించారు. ఈ నెల9 నుంచి 15వ తేదీ వరకు జరగనున్న నాభూమి–నాదేశం కార్యక్రమం కింద రోజువారీ చేయాల్సిన విషయాలను వివరించారు. ఏపీవో గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగుపై సూచనలు


రైతులకు సూచనలిస్తున్న ఏవో ఉషారాణి

వై.రామవరం: పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని చవిటిదిబ్బలు గ్రామంలో నిర్వహించిన శిక్షణ తరగతులపై బుధవారం ఏఓ ఉషారాణి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయం చేసే విధానం, తూనీగ, వానపాము వంటి ఉపకార క్రిమికీటకాల వల్ల రైతులకు కలిగే మేలు గురించి వివరించారు. సర్పంచ్ బచ్చలి చిన్నమ్ములు, వైఎస్సార్‌సీపీ నేత రమేష్, వీఏఏలు, వీహెచ్‌ఏలు, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు


మాట్లాడుతున్న ఎంపీడీవో సీతయ్య

కొయ్యూరు: మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డీఏలతో ఎంపీడీవో లాలం సీతయ్య బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కొంత మంది సచివాలయ సిబ్బంది సమాచారం ఇవ్వకుండా విధులకు రావడం లేదన్నారు. సెలవు పెడితే తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శికి లీవ్‌లెటర్ అందజేయాలని సూచించారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పనులు గడువులోగా పూర్తి చేయాలని, పెండింగ్ ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఈవోఆర్‌డీ నాయుడు పాల్గొన్నారు.

కల్వర్టు మరమ్మతుకు చర్యలు


కొట్టుకుపోయిన కల్వర్టును పరిశీలిస్తున్న ఎంపీడీవో చంద్రశేఖరరావు

జి.మాడుగుల: మండలంలో భీరం పంచాయతీలో వరదలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను బుధవారం ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు పరిశీలించారు. వర్షాలకు కొట్టుకుపోయిన బొడ్డపుట్టు–వి.కోడాపల్లి గ్రామాల మధ్య కల్వర్టును ఆయన పరిశీలించారు. కల్వర్టు, రోడ్డు మార్గం తక్షణ మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా ఆయా పనులకు రూ.5లక్షల విలువతో ప్రతిపాదనలు తయారు చేయాలని మండల ఇంజనీరింగ్ అధికారి ఎస్.మాణిక్యాన్ని ఆయన ఆదేశించారు.

ముంపు ప్రాంతంగా గుర్తించాలని వినతి

వీఆర్‌పురం: రేఖపల్లి పంచాయతీలోని అన్నవరం గ్రామాన్ని పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామంగా ప్రకటించి పరిహారం అందించాలని గ్రామస్తులు చింతూరు ఐటీడీఏ పీఓ సూరజ్‌గనోరేను కోరారు. మండలంలో బుధవారం పర్యటించిన ఆయనను గ్రామస్తులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. వరదల సమయం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియచేశారు. సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


జి.మాడుగులలో గర్భిణులు, బాలింతలకు కిట్‌లను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు


ముంచంగిపుట్టులో సరకులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సీతమ్మ, సర్పంచులు, అధికారులు, నేతలు


అనంతగిరిలో కిట్‌లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, జెడ్పీటీసీ గంగరాజు, సీడీపీవో సంతోషికుమారి


రాజవొమ్మంగిలో గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

వైఎస్సార్ సంపూర్ణ పోషణతో ఆరోగ్యం

- టేక్ హోమ్ రేషన్ పంపిణీ
- సామూహిక సీమంతాలు
- గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య భద్రతపై సూచనలు

అరకులోయటౌన్: జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ కిట్‌లను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక సీమంతాలు నిర్వహించి, గర్భిణులకు పసుపు, కుంకుమ, గాజులు, పండ్లను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ఐసీడీఎస్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిందన్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పోషక ఆహారం లోపంతో గర్భిణులు, బాలింతలు ఉండకూడదనే ఉద్దేశంతో ఎంతో పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని, వారికి ఇబ్బందులు లేకుండా ఇంటికే అంగన్వాడీ కేంద్రాల ద్వారా వైఎస్సార్ సంపూర్ణ పోషణ సరకులు పంపిణీ చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా గర్భిణులు, బాలింతలకు ఎంతో మేలు కలుగుతుందని, పోషకాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డకు పూర్తిస్థాయి ఆరోగ్యం చేకూరుతుందన్నారు. రక్తహీనత సమస్య లేకుండా ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందజేస్తోందన్నారు.


కొయ్యూరులో మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్

మాతా శిశు మరణాలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కిట్‌లో 3 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, అర కిలో వంటనూనె, 25 గుడ్లు, 5 లీటర్లపాలు, 2 కిలోల గోధుమ పిండి, కిలో రాగి పిండి, అరకిలోఎండు కర్జూరం, అరకిలో చొప్పున శెనగ చెక్కీలు, బెల్లం అందిస్తున్నట్టు తెలిపారు. గర్భిణులు, బాలింతలు నిర్లక్ష్యం వహించకుండా సరకుల కిట్‌లను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పౌష్టకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు.

అరకులోయ మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషణి, సీడీపీవో శారద, వైస్ ఎంపీపీ రామన్న, నాయకుడు ఎస్.నర్సింగ్, సూపర్‌వైజర్లు అరుణశ్రీ, లక్ష్మీ, పార్వతి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.


రేషన్ తీసుకున్న గర్భిణులు, బాలింతలు

దుంబ్రిగుడ: ఐసీడీఎస్ పీవో నీలిమ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ, వైస్ ఎంపీపీలు ఆనందరావు, లలిత, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, సర్పంచ్ వెంకటరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారమేష్, ఎంపీడీవో ఉషారాణి, నాయకులు సింహాచలం, శ్రీరాములు, ఎంపీటీసీ సభ్యులు విజయ, గీత తదితరులు పాల్గొన్నారు.


జీకేవీధిలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు అందజేస్తున్న ఎంపీపీ కుమారి తదితరులు

ముంచంగిపుట్టు: ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఎంపీడీవో రమేష్, సీడీపీవో వరహాలమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, సర్పంచ్‌లు రమేష్, త్రినాథ్, నాయకులు కొండలరావు, తిరుపతి, దాసు, రాజారావు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, ఐసీడీఎస్ సీడీపీవో సంతోషికుమారి, తహసీల్దార్ రాంబాయి, ఏటీడబ్ల్యూవో వెంకటరమణ, ఎంఈవో బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: వెలుగు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బొండా వరహాలమ్మ, ఎంపీడీవో పూర్ణయ్య, తహసీల్దార్ కృష్ణారావు, వైస్ ఎంపీపీ రాజుబాబు, సీడీపీవో రాజేశ్వరి, ఆర్ఐ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్‌బాబు, ఎంపీడీవో సీతయ్య, తహసీల్దార్ తిరుమలరావు, సీడీపీవో విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని ఊబపోలం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు శివరత్నం, సర్పంచ్ లక్ష్మి, వైస్ సర్పంచ్ ఆనంద్, దేముడు, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, సీడీపీవో లక్ష్మిదేవి పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూషదేవి, సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీడీవో ఆశాజ్యోతి, తహసీల్దార్ లచ్చపాత్రుడు, ఐసీడీఎస్ సీడీపీవో రమణి, ఏసీడీపీవో రామలక్ష్మి, సూపర్‌వైజర్ విజయ, ఎంపీటీసీ సభ్యులు ధారలక్ష్మి, జయలక్ష్మి పాల్గొన్నారు.

మారేడుమిల్లి: ఐసీడీఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలితకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, వైస్ ఎంపీపీ రవి కుమార్, సర్పంచ్ జాకబ్, వైస్ సర్పంచ్ వీరబాబు, ఐసీడీఎస్ పీవో ప్రసన్న విశ్వనాథన్, సూపర్ వైజర్లు నారాయణమ్మ, రవళి, సీత పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి, వైస్ ఎంపీపీ చప్పా చంద్రరాణి, ఎంపీటీసీ గంగదుర్గ, తహసీల్దార్ వై.వి. సుబ్రహ్మణ్యాచారి, సీడీపీవో దేవమణి, సూపర్‌వైజర్ అరుణలత తదితరులు పాల్గొన్నారు.


దుంబ్రిగుడలో సామూహిక సీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ తదితరులు


మారేడుమిల్లిలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


చింతపల్లిలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అనూషదేవి, అధికారులు

ముంపు బాధితులకు అండగా ప్రభుత్వం

ఎటపాక: గోదావరి వరద ముంపు బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని జెడ్పీటీసీ సభ్యురాలు ఉబ్బా సుస్మిత అన్నారు. నందిగామ గ్రామంలో వరద ముంపు బాధితులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరదల సమయంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వలంటీర్లు గ్రామాల్లోనే ఉండి ప్రజలకు తోడుగా సేవలందించారన్నారు. ప్రభుత్వం నుంచి బాధితులకు అన్ని విధాలుగా సాయమందిస్తారన్నారు. సర్పంచ్ బేబి, మండల పార్టీ కన్వీనర్ తానికొండ వాసు, ఉబ్బా సత్యం, వీఆర్వో సావిత్రి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


బాధితులకు నిత్యావసరాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

మన్యం బంద్‌పై ప్రచారం

అరకులోయటౌన్: మండల కేంద్రంలో ఆదివాసీ గిరిజన సంఘం, దండకారణ్య విమోచన సమితి ఆధ్వర్యంలో బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. మన్యంలో గురువారం చేపట్టనున్న బంద్‌పై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల పలువురు నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు తదితర సంఘటనలను నిరసిస్తూ గురువారం మన్యం బంద్ చేయపడుతున్నామని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు రామన్న, దశరథ్, రామారావు, అర్జున్, గోపి, జాన్‌బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

వీఆర్ పురం: బీజేపీ ఓబీసీ జిల్లా మహిళా కార్యదర్శిగా కుందూరు పావని నియమించినట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ చెప్పారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి తనను మహిళా నాయకురాలిగా నియమించిన పార్టీ ప్రతినిధులు గోపీకృష్ణ, సుబ్రహ్మణ్యంలకు రుణపడి ఉంటానన్నారు.పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తామన్నారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళి


అరకులోయ కాలేజీలో పింగళి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది


పాడేరు కాలేజీలో మాట్లాడుతున్న రాజనీతి శాస్త్ర విభాగాధిపతి రమేష్‌బాబు

అరకులోయటౌన్: జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్, అధ్యాపకులు వెంకయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు మాట్లాడుతూ జాతీయ జెండా ఆవశ్యకత, గొప్పదనం గురించి కొనియాడారు. దేశం కోసం పోరాడిన ప్రతి నాయకుడిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, అధ్యాపకులు వై.విజయలక్ష్మి, కె.పుష్పరాజు, పి.సుందరీ మణి, గణేష్, నాగేశ్వరరావు, గుర్రయ్య, ఎన్ఎస్ఎస్ పీఓ నాగబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్ : జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య తెలుగువాడు కావడం మన కెంతో గర్వకారణమని పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగాధిపతి రమేష్‌బాబు అన్నారు. పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం పింగళి వెంకయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పింగళి వెంకయ్యను ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. అధ్యాపకులు కోటేశ్వరరావు, గౌరీశంకర్, శంకర్‌రావు, అచ్యూత్, జయలక్ష్మి, ధర్మారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం


వెలమలకోటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

రంపచోడవరం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని బి.వి.కోట సచివాలయ పరిధిలోని వెలమలకోట తదితర గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 125 గడపలను ఎమ్మెల్యే సందర్శించి, ఇంటింటికీ వెళ్లి యోగ క్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం పారదర్శకంగా, పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందజేస్తోందన్నారు. గ్రామాల్లో జోరుగా అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ బందం శ్రీదేవి, పండా వెంకటలక్ష్మి, సచివాలయ కన్వీనర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం


ముంచంగిపుట్టులో ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ సీతమ్మ,అధికారులు, విద్యార్థులు


జి.మాడుగులలో అవగాహన ర్యాలీలో సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ విజయకుమారి


జీకే వీధిలో చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్యాధికారి వినయ్‌కుమార్

ముంచంగిపుట్టు: జిల్లాలోని పలు ప్రాంతాల్లో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ఆవశ్యకత, ప్రాధాన్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ర్యాలీలు నిర్వహించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమన్నారు. తల్లులు బిడ్డ పుట్టిన గంట వ్యవధిలో బిడ్డకు ముర్రుపాలు అందజేయాలని సూచించారు. దీంతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.బిడ్డ పుట్టినప్పడి నుంచి 5 సంవత్సరాల వరకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. బాలింతలు పోషకాహారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ కిట్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముంచంగిపుట్టులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కిముడు రాంబాబు, ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి, సీడీపీవో సువర్ణకుమారి, వార్డు సభ్యురాలు మణి, ఎఎన్ఎం మణి తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: రింతాడ సబ్‌సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో పిల్లలకు టీకాలు వేశారు. హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎమ్ కుమారి, సిబ్బంది రామాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొట్టిన వాహనం

ముగ్గురికి తీవ్ర గాయాలు

అనంతగిరి: ఘాట్‌రోడ్డు తైడ సమీపంలో గల మలుపు వద్ద వాహనం అదుపుతప్పి చెట్టును బలంగా ఢీకొట్టడంతో ముగ్గురు గిరిజనులు తీవ్రంగా గాయపడ్డారు. డుంబ్రిగుడ మండలం కించుమండ పంచాయతీ కితలంగి గ్రామానికి చెందిన దోన్ను, ఆనంద్, మరో గిరిజనుడితో కలిసి బుధవారం కించుమండ వారపు సంతలో అల్లం, పనసకాయలు, కూరగాయలను కొనుగోలు చేసి, వాహనంలో లోడు చేసుకుని విశాఖపట్నం పూర్ణమార్కెట్ తరలిస్తున్నారు. అనంతగిరి ఘాట్‌రోడ్డు తైడ సమీపంలో గల మలుపు వద్దకు వచ్చేసరికి వాహనం బ్రేక్ ఫెయిల్ కావడంతో వాహనం అదుపుతప్పి చెట్టును బలంగా ఢీకొట్టింది. ముందు భాగంలో కూర్చున్న దోన్ను, ఆనంద్, మరో గిరిజనుడు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సాయంతో క్షతగాత్రులను బయటకు తీసి, ప్రైవేటు వాహనంలో ఎస్.కోట ఏరియా ఆస్పత్రికి తరలించారు.


అదుపు తప్పి ఢీకొట్టిన వాహనం

ఎమ్మెల్యేకు మహిళా పోలీసుల వినతి

రంపచోడవరం: స్థానిక ఐటీడీఏ కార్యాలయాన్ని బుధవారం సందర్శించిన రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిని మహిళా పోలీసులు కలిసి వినతి పత్రం అందజేశారు. హోంశాఖలోనే తమను కొనసాగించాలే చూడాలని, తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి


సికెల్‌సెల్ ఎనీమియా బాధితులకు పింఛన్ అందిస్తున్న ఎంపీటీసీ వెంకటరామరెడ్డి తదితరులు

ఎటపాక: నెల్లిపాక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం గుండాల గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి, రోగులకు వైద్య పరీక్షలుచేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ గొంగడి వెంకటరామరెడ్డి, సర్పంచ్ గుండి సీతాలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ సందర్భంగా సికిల్‌సెల్ ఎనీమియాతో బాధపడుతున్న ఇద్దరికి ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్‌ను అందజేశారు. డాక్టర్ ప్రత్యూష్, ఉప సర్పంచ్ శశికుమార్, కన్వీనర్లు నర్సింహారావు, సురేష్ ,రాము, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.